# ఇంటివాళ్ళమ్మాయి

"దీహరా"

శనివారం. మబ్బువేసి చీకటిగా ఉంది.

కుర్చీ కిటికీదగ్గరగా లాక్కొని కుర్చీలో కూర్చున్నా. యాకూబ్ అరుగుమీద కూర్చున్నాడు. క్యాంప్‌నుంచి వచ్చి కాళ్లూచేతులు కడుక్కొని కొద్దిగా రెస్ట్ తీసికుంటున్నాను. అయిదున్నర కావస్తోంది.

"అయ్యగారు ఉన్నారా?" యాకూబ్‌నెవరో అడుగుతున్నారు బయట.

కర్టెన్ సందుల్లోంచి బయటికి చూసేటంతలో వసంత లోపలికి వచ్చింది. లేచి, ఉన్న ఒక్క కుర్చీ చూపి కూర్చోమందామనుకుంటున్నంతలో నే ఎదురుగ్గా స్టూల్‌పైన కూర్చుంది.

వసంత, మా 'ఇంటాయన' కూతురు. కాలేజీలో బి. ఏ. చదువుతోంది. ఒక్కత్తే అమ్మాయేమో, ఆవిడ అభిమానాలకి, ఆశయాలకి అడ్డు చెప్పడానికి ఎవరికీ గుండెల్లేవు. అందుకని ఉత్సాహం, పట్టుదల కొంచెం ఎక్కువ మోతాదులో ఉంటాయి, సహజంగానే.

"అబ్బ! ఈ వెధవ్యాన ఒకటి! ఎక్కడికీ పోడానికి లేకుండా!" చిరాగ్గా అంది, వారపత్రిక పేజీలు తిరగేస్తూ.

సమాధానం వెంటనే తట్టక, "మరే" అని ఊరుకున్నాను.

"మీకెలా కాలక్షేపం అవుతుంది, ఒంటరిగా ఈ గదిలోకి అలా రోడ్డుమీదికి, ఆకాశంలోకి చూస్తూ కాలం గడిపేస్తారేమిటి?" అంది నవ్వుతూ.

"నాకసలు టైమెక్కడ? ఏదో పని ఉంటూనే ఉంది. ఏమున్నా మిగిల్తే ఏమున్నా పుస్తకాలు చదువుతూ కూచుంటాను."

"మీకూ ఉందన్నమాట అవిచ్చి! నాకే మన్నా ఇవ్వండి, రెండుమూడు రోజుల్లో ఇచ్చేస్తాను" అని కాసేపాగి, "మీరు కథలు వ్రాస్తారటగా!" అంది అదేదో తప్పు పని అన్నట్టు, కొంచెం గొంతు తగ్గించి.

"ఆఁ ఏదో లెండి, ఉబుసుపోక రెండుమూడు వ్రాశానంతే" నేనూ కొంచెం సిగ్గుపడుతూనే అన్నాను. నాకసలు ఆ అమ్మాయితో మాటలంటేనే భయం. మా ఇద్దరికీ ముఖ్యంగా వున్న తేడా, జీవితంఅంతా రోజా పూల పాన్పు, బ్రతుకంతా ఓ తీయని పాట అని కలలుగంటూ చందమామతోటి వరాగాలు, తారకలతో సంభాషణలు సాగించే సునుశేత విద్యార్థిజీవితం ఆమెదికి నాఆశయాలకి ఆదర్శాలకి ఉద్యోగంలో చేరినమర్నాడే తిలోదకాలిచ్చుకుని, పాత కలలన్నిటినీ చూసి వికటంగా నవ్వుకునే ఉద్యోగిని నేను. ఉషారాగంతో ఇప్పుడిప్పుడే ఎర్రబారుతున్న గులాబీరేక ఆమె. గట్టిపడుతున్న కాయని నేను. నన్నూ, నా జీవితంపైని భావాల్నీ చూసి వెక్కిరిస్తూంది వసంత. ఆమెనీ ఆమె ఆకాశపు టెత్తుల్నీ చూసి జాలిపడతాను నేను.

"కొంచెం చూడనిస్తారా?" నేనేదో తే భయపడుతున్నానో దాన్నే ఆమె కళ్ళ చివరనుంచి చూస్తూ అడిగింది. నేనెప్పుడో చదువుకునే రోజుల్లో వ్రాసిన ప్రణయగాథలవి. వాటిని చూపడం అందులోనూ, వసంతకి, నే నూహించలేని పని.

"అవి మీకు నచ్చవు. మీలాంటివాళ్ళు చదవకూడదుకూడా... పైగా అవి నాదగ్గర లేవు" ఆఖరిమాటగా కొంచెం బొంకాను ఆమెను తప్పించుకోడానికి.

కొంచెం కోపంగా చూసింది. అటువంటి నిరాకరణ ఆమె సహించరానిది. నేనిచ్చిన మిగతా పుస్తకాలేవో తీసుకొని వెళ్ళిపోయింది.

* * *

వసంత, లేత గులాబీరంగు సిల్కుచీర కట్టుకుని రిక్షా ఎక్కబోతున్నప్పుడే, నేను ఆఫీసునుంచి ఎదురయ్యాను. "ఒంటివాణ్ని. కొంచెం ఆగి మరీ వెళ్ళండి" అన్నాను నవ్వుకుంటూ.

వసంత నవ్వలేదు. పైగా కళ్లు దించేసుకుంది. ఇంకా కసిగానే ఉందన్నమాట.

యాకూబ్ ఏదో పాంఫ్లెట్ తీసుకొచ్చాడు. అది కాలేజిలో ఏదో ఎగ్జిబిషన్ గురించి. ఆరేళ్ళక్రితం మా కాలేజీలో జరిగిన తతంగాలన్నీ జ్ఞాపకానికి వచ్చాయి. ఆ రోజుల్ని తలవడం మా నేయడమే మంచిదనిపిస్తుంది—పాత విషయాలన్నీ మనస్సుని మరింత కలత పెట్టాయి.

మెరుపులా ఓ ఆలోచన వచ్చింది. వెంటనే, నాకు చేతయినంతగా తయారయి కాలేజీకి బయలు దేరాను.

ఎగ్జిబిషన్ అంతా మంచి హడావుడిగా ఉంది. తిరిగి తిరిగి చివరికి ఓ స్టాల్ దగ్గిరికి వచ్చాను. అది చేతిపనులకు సంబంధించినది. అమ్మాయిలు, అబ్బాయిలు తయారు చేసినవన్నీ అక్కడఉంచారు. నే నూహించినట్టుగానే, వసంత అక్కడ వుంటేరు. నే నామెని చూడనట్టుగ నే ఒక్కొక్కటి చూస్తూ ఓ ప్రక్కగా నడిచిపోయాను. రకరకాల లేసులు, ఎంబ్రాయిడరీ, క్రాస్ స్టిచ్, పూసల కూర్పు—ఏవేవిటో ఉన్నాయి. కొన్నిటిమీద 'క. వి.' అనే పొడి అక్షరాలు ఇంగ్లీషులో కనబడ్డాయి. ఆ పేరు ఎవరిదో నాకు తెలుసు. నా అనుమానం రూఢి అయేందుకు వీలుగా, వసంత నా వెనకాల నిలబడింది. నేనక్కడికి వచ్చేసరికి. నా ముఖంలో భావాల్ని జాగ్రత్తగా కనిపెట్టోంది, మాట్లాడకుండానే.

"ఇవి పెట్టినవారు, స్వయంగానే చేశారా లేక—కొని తెచ్చారా?" నేను నవ్వు నాపుకుంటూ వసంతని కాకుండా మరో అమ్మాయిని ఇంగ్లీషులో అడిగాను. వసంతలో మారుతున్న రంగుల్ని కనుకొలనులనుంచి పరి

---

## బందీ ఇబ్బంది

జైల్లో ఒక బందీ దిగులుగా కూర్చుని ఉండడం చూసి సాటిబందీఅడిగాడు కారణం.

'నా బంధువు లెవ్వరూ నన్ను చూట్టానికి రాలేకపోయారే అని బాధ పడుతున్నాను' అన్నాడా బందీ.

'రాకపోవడానికి కారణం'అడిగాడతను.

'వాళ్ళంతాకూడా ఇదే జైల్లో పక్కగదుల్లో ఉండడమే' అని అతను టూకీగా జవాబిచ్చాడు.

---

తిలిస్తూ. నా వెనకాలనుంచో ఇద్దరు కుర్రాళ్లు పక్కికిలించారు.

"స్వయంగా చేయకుండా, మావని చెప్పుకోరెందుకూ!" కొంచెం కటువంగా అంది వసంత. తీవ్రంగా చూసింది నాకేసి చురుక్కుమనేలాగ.

నేను బయటికి వచ్చేశాను. కాని ఆ సాయంకాలంవసంత ఇంటిలో చాలా గొడవ చేసింది. జరిగినసంగతి ఎవరికీ తెలియదు. వసంతమాత్రం నామీదే చికాకుపడిపోయింది. ఆ పరిచయం తర్వాత నెమ్మదిగా వసంతతో చనువెక్కువయింది. కొంచెం భయంకూడా తగ్గింది.

ఓ సాయంకాలం.

పార్కు రేడియో, పాటలు పాడుతోంది. నేను ఓ మూలగా చెట్టుక్రింద కూర్చొని నాకు చేతనయింది—పాతవన్నీ నెమరేసుకోడం—చేస్తున్నాను. అప్పుడప్పుడు చెట్లమీది పక్షులు, ఆకాశంలో మబ్బులు, దూరంగా కదులుతున్న రంగు రంగుల చీరలు, నా చుట్టూ అలుముకొన్న ఆలోచనల డొంకల్ని ఛేదించుకొని లోపలికి ప్రవేశిస్తున్నాయి.

ఒక్కసారిగా నాకు కంపం పట్టుకుంది. నేను భయపడుతున్న మహా విపత్కర సంఘటన, వెయ్యి చేతులు చాపుకుంటూ సమీపిస్తోంది. ఓ డజనుమంది కాలేజీ అమ్మాయిలు నా చెట్టు దగ్గరకే చేరుతున్నారు పెద్ద గోలచేసుకుంటూ.


"రక్షించండని" గావుకేకలు పెట్టినా వినిపించుకోనేటందుకు సమీపంలో నాజాతివాడెవడూ లేడు!

అసలు చిక్కేమిటంటే, ఆ గాంగ్‌లో వసంతఉంది. ఆమె ముఖంలో "ఈ రోజు నీపని చూసుకోమ"నే పెంకె చూపు ఉంది. పైగా నా చేతిలో, మా పాతకాలేజీ మేగజైన్ – నా కథలు పడినది—ఉంది. లేచి వెళ్లడానికి కొద్దిపాటి అభిమానం అడ్డురాగా అలాగే కూర్చుండి పోయాను.

"హల్లో! మిస్టర్ రావ్! గాలి మేస్తున్నట్టున్నారే!" ఆమె ఇష్టంవచ్చినట్టు మాట్లాడుతుందని తెలుసుగనక దేనికైనా సిద్ధమున్నట్టు కూర్చొని తలూపాను.

"మీరూ అందుకే వచ్చినట్టున్నారు!" ప్రశ్నార్థకంగా చిరునవ్వు విసిరాను.

"అన్నట్టు మర్చిపోయాను. ఈయన రావుగారని మా ఇంట్లో ఉంటున్నారు. మాజీ రసికులు. పూర్వాశ్రమంలో మనం చదవకూడని రెండుమూడు కథలు వ్రాశారట" పరిచయవాక్యాలు పలికింది వసంత. చుట్టూ ఉన్నవాళ్లంతా గొల్లుమన్నారు. నా అనుమానమేమిటంటే వాళ్లందరూ ముందు తయ్యారులోనే ఉన్నారు. అందరూ తలో మాటా విసురుతున్నారు.



"......ఆంధ్రదేశమంతటా వాతావరణం పొడిగానే ఉంటుంది......"

చిత్రం: డి. వెంకటరావు, (నెల్లూరు)

"ఆ పుస్తకమేమిటో చూడనిస్తారా?" ఓ పొడుగాటి రెండుజడలమ్మాయి అడిగింది. అడుగుతూనే, చేతిక్రింది పుస్తకం తీసింది. మా స్నేహితుడొకడు అంటూండేవాడు—"నలుగురు అమ్మాయిలు కలిస్తే నలుగురబ్బాయిలు చేసేదానికన్న ఎక్కువ అల్లరి చేస్తా"రని—నిజం అప్పటిదాకా అర్థంగా లేదు నాకు.

"ఒకటి, రెండు, మూడు, నాలుగు అబ్బో చాలా వ్రాశారే! మీ పేరుతో చాలా పడ్డాయి అవన్నీ మీరే వ్రాశారా?" వసంత స్నేహితురాలు చేతిలోని పుస్తకంలో నా ఆర్టికల్స్‌ని లెక్కపెట్టి, కొంటెగా అంది నాతో. ఏమి చెప్పాలో, నేనాలోచించుకుంటూండగానే, నా సమాధానం అక్కర్లేనట్టు వాళ్ళంతా విరగబడి నవ్వడం మొదలెట్టారు.

నాకు చీకాకెక్కువైంది. భరించలేని కోపంతో లేచివచ్చేశాను. పుస్తకొన్నక్కడే వదిలేసి.

ఆసాయంకాలం నాజీవితంలో మరుపురానిది. రాత్రి హోటల్నుంచి నేను రెండు సినిమాలకీ పోయివస్తేనేగాని, ఆబాధ వదల్లేదు. ఇల్లు మార్చేయాలని కూడా ఆలోచించాను. ఆ అమ్మాయి ముఖాన్నిలాగైనా తప్పించుకోవాలనే ఉద్దేశ్యంతో మూడు రోజులు కొంపు వేసేశాను వరుసగా. రాత్రే పదకొండింటికో గాని వచ్చేవాణ్ణి గాదు. ఆ అమ్మాయి పొద్దున్న ఎనిమిదిగంటలకి లేచేంతలో నేను బయటపడే వాణ్ణి.

ఓ సాయంకాలం తప్పనిసరిగా రూంలోనే కూర్చోవాల్సి వచ్చింది.

కాసేపటికి విసుగెత్తి షికారు బయల్దేరాను. మెట్లు దిగేంతలో, "ఒక్కసారి ఇలా వస్తారా?" అని పిలిచారు వెనుకనుంచి.

వెనక్కి తిరిగాను. వసంత, వాళ్ళ గుమ్మంలో నిల్చొని ఉంది. ఆమె కళ్ళు చాలా ప్రశాంతంగా ఉన్నాయి ముఖంలో చిలిపితనం పోయి గంభీరంగా ఉంది. నేను చిన్నగా నవ్వి లోపలికి అడుగులు వేశాను. వసంత టేబిల్ పైన కాఫీ కప్పు ఉంచింది. నష్టపరిహారమూ అని నవ్వేచ్చింది. వసంత నాన్న, అమ్మ గుళ్ళోకెళ్లారుట. వసంత ఒక్కత్తేవుంది. కాసేపుఎటో చూస్తూ అదోలాగ మాట్లాడింది. ఆతర్వాత సూటిగా "మీరేమైనా నొచ్చుకున్నారా?" అంది. నాకేం చెప్పాలో తోచలేదు. లేదని మామూలుగా అనేయడానికి మనసొప్పలేదు. నేనేదైనా అనేంతలో "క్షమించండి ఏదో మామూలుగానే అనుకున్నానుగాని మీరింకోలా అనుకుంటారనుకోలేదు," అంది తలవంచుకుని. ఆ మాటలు నామీద చాలా తీవ్రంగా పనిచేశాయి. నాకూ కొంత గంభీరత వచ్చింది.

"క్షమించడానికేముందిందులో? నేను చేశాను. మీరు వప్పజెప్పారు. అంతేగా!" అన్నాను. వసంత [illegible] నాకళ్లలోకి, ఏవోలోతుల్ని కనిపెడుతున్నట్టు చూసింది.

"నన్ను మీరు అనకండి" సాధ్యమైనంత నొక్కి అంది. కాసేపు మామధ్య నిశ్శబ్దం ఆవరించింది.

"నేనేమనుకున్నానని మీరనుకున్నారు? సారీ నువ్వనుకున్నావు?" నేను మాటల్ని మధ్యలో మార్చాల్సి వచ్చింది ఆమె చూపుల వాడికి జడుసుకుని.

# ఇంటివాళ్ళమ్మాయి

"ఎప్పటలాగా ఉంటానని మాటివ్వండి" అంది నెమ్మదిగా తలవంచుకునే. నాకు వసంతని చూసి మొదటిసారిగా రకరకాల ఆలోచనలు పోయాయి. ఆ రోజు వసంత అమాయకత్వమంతా కళ్లలో వెల్లబోసుకుంది. కనపడితే కసితీరేలా మాటలందామనుకున్న నేను, ఆ జాలిచూపులకి ఇట్టే లొంగిపోయాను. నా పుస్తకం నాకు తిరిగి ఇచ్చేసింది.

ఈరోజు, ఊరి వెలపల మా బాగళాలో. (దూరంగా స్మశానంలో నక్కల అరుపులికి లయగా గోదావరి హోరెత్తుతుంటే,) బాబిగాడ్ని జోకొట్టివచ్చి వసంత ప్రక్కన కూర్చుంది, చొక్కా బటన్స్ సరుతూ.

"ఏమీ తెలియనట్లు నటించి మోసం చేశారు" వసంత కదో అలవాటు, దొంగ కోపాలు తెచ్చుకొని ఎత్తిపొడవడం.

"మరి! నేనేదో వాడిదెబ్బలు, ప్లాను వెండ్లతో ధస్తుంటే, కూచోపెట్టి, ఏవో గాలి కబుర్లన్నీ వల్లెవేయించి..."

"చాలెండి!" వసంత తన చెంపల్తో నా నోరు మూసింది.

"ఎప్పుడు మీరు నన్ను మొట్టమొదటిసారి చూసి..." మళ్ళీ మొదలెట్టి మధ్యలో ఆగింది వసంత.

"చూసి...?" తెలియనట్టడిగాను.

కోపంగా చూసింది వెక్కిరిస్తూ. మళ్ళీ మొదటికొచ్చి.

"అంతవరదాకా ఏదో పెంకిపిల్ల అనుకొనుంటారుగదా! ఎప్పుడు తొలిసారి నా గురించి..." సిగ్గుపడుతోంది పూర్తి చేయడానికి వసంత.

నాకు నవ్వొచ్చింది.

"ఆరోజు పార్కులో మతాని తీసికొచ్చి దౌర్జన్యం చేశావే! ఆరోజు నీ కళ్ళలో ఉత్సాహం, పెంకితనం, కొంటెతనం... ఇంకా ఎన్నో కలిసిపోయి తాండవం చేశాయి గదా! ఆ వేళ!"

"పోండి" నవ్వు నాపుకుంటూ వాలిపోయింది వసంత.

ఏరోజు మొదటిసారిగా ఆమెని ప్రేమించింది? నాకే అనుమానం! ★

---

వాణి: 'తను ప్రేమించిన వ్యక్తికోసం ఆడది ఎంతకయినా వెనుదీయదు కాని మగవాడే...'

రాణి: 'ఆ విషయం నేను ఒక్కడితో కాదు—అనేకమంది విషయంలో తెలుసుకున్నాను!'

---

# భారతి

## 1959 నవంబరు సంచిక

### కవిత:

విశ్వనాథ మధ్యాక్కరలు: శ్రీ గిరి శతకము —శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఋషివాణి —శ్రీ బెస్యారి శ్రీనివాసమూర్తి

విశ్వమున విశిష్టుడెవడు? —శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి

విప్రయోగి —శ్రీ సాళ్వ కృష్ణమూర్తి

కథావస్తువు పోయింది! —శ్రీ కె. బాబూరావు

### వ్యాసాలు:

ఎఱ్ఱనుండ భూపతి చేబ్రోలు శాసనము —శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ

బూర్గులవారి భాషాసేవ —శ్రీ బి. రామరాజు

భారతీయ తత్త్వమీమాంస:

నేటి ప్రజారాజ్యాలు —శ్రీ కొటూరి వెంకటేశ్వరరావు

కోనగణపతి ఖండవల్లి శాసనము —శ్రీ మరగాని కృష్ణమూర్తి

రోహిణీ చంద్రమంగళ యోగము—శ్రీ రాళ్లపలి గోపాలకృష్ణమాచార్యులు

తృతీయ ప్రణాళిక: నిరుద్యోగ సమస్య—శ్రీ బులుసు వెంకటసుబ్బారావు

ప్రాకృతభాష: శ్రీ పరవస్తువారి సేవ—శ్రీ నిడుదవోలు వేంకటరావు

ద్విపదభారతము: బాలసరస్వతి లోపాలు—శ్రీ కొమ్మనమంచి జోగయ్యశర్మ

కథకళి సాహిత్యము —శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు

నన్నెచోడుని వర్ణనలో వన్నెలు చిన్నెలు —శ్రీమతి వి. రాజేశ్వరి

సాహితీ సుగతుని స్వగతం —రామచంద్ర

### కథలు:

ఘటన —శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

తుంతప్పులు! —శ్రీ "కిండిల"

### వ్యంగరచన:

మహాకవి శివయ్యగారి స్వీయచరిత్ర —శ్రీ యస్వీ జోగారావు

### కలగూరగంప:

"పల్లవుల శిల్పశైలి"

### గ్రంథవిమర్శనము:

వెన్నెలవాడ, రాగహృదయం, కావ్యమాల, గాంధీగీత, హైకోయి, చకోర సందేశము.

వార్తలు, మనవిమాటలు.

## వెల: రు. 1-0-0

మేనేజర్, భారతి, 7, తంబుచెట్టివీధి, మద్రాసు-1.